**1976 నల సంవత్సర ఉగాది కథానికల పోటీలో తృతీయ బహుమతి రు. 300 పొందినకథ**

## హరిజనవాడ నుంచి ఊరికి వచ్చే రోడ్డుమీద వెంకమ్మ నడుస్తోంది. నల్లని చాయ! మాసిన గళ్ళచీర! ఆమె యవ్వనంలో ఉన్నా ఎందుకో ఉండవలసినంత ఆకర్షణీయంగా ఉన్నట్లు లేదు.

చూచుకాలు నల్లబడి భర్తల హృదయాలు కళవళపడగా రాకుమార్తెలు గర్వం దాల్చి రాజమాతలు కాబోయే తరుణం—మాలదీ. ఏదదీ అయినా ఆడదికూడా కావటంవల్ల ఆమెకు కూడా వచ్చింది. ఏదో ఆలోచనల మేఘాలు ఆమె ముఖాన్ని క్రమ్మి ఉన్నాయి.

ఆ ఆలోచనల మేఘాలకి ఆకారం— ఒక పెద్ద రొట్టె! కారణం... ఒక చిన్న రొట్టె ముక్క— ఆమె చేతిలో పురికొస తాళ్ళతో మూతులు కట్టిన మూడు సీసాలు మడత పెట్టిన రూపాయి కాగితమూ ఉన్నాయి. మరో చేతిలో కుండ ఉంది.

షావుకారు కొట్టు దగ్గిర సీసాలనీ, రూపాయినీ, ఇచ్చి బేడ చింతపండు, బేడ కిరసనూనె, బేడ నూనె; అర్ధణా 'కారం' అణా పొగాకు కట్ట తీసుకుంది. పొగాకుకట్ట వాసనచూస్తూ "వాసనేలేదు" అంటూ ప్రతి దాన్నీ "కొంతెయ్యండి షావుకారయ్యా!" అంటూ కొసరుతూ బేరం పూర్తి చేసింది. మిగిలిన డబ్బులు కొంటెన దోపు కొని సీసాలను ఆ అరుగుమీదే విడిచి చెరువుకు నడిచింది. ఆ చెరువుకు మాలవాళ్ళ రేవు అది. మిగిలిన రేవులన్నీ రాస్త దాగా కట్టబడి ఉన్నాయి. ఈ రేవులో మాత్రం నాలుగు రాళ్ళని పేర్చి రేవు చేశారు. జాగ్రత్తగా చూసుకోకపోతే నాచుపట్టిన వంకరటింకర రాళ్ళ మీద చాలా ప్రమాదం.

చెరువులో నీళ్ళు ముంచుకొని ఒడ్డు మీదకు వచ్చేసరికి ఆమెకు అలుపు వచ్చింది. కొద్దిసేపు నిలబడి ఆయాసం తీర్చుకుంటూండగా బిందె తోముకుంటున్న నారమ్మ పల్కరించింది.

"ఏటుందప్పా! అలుపొచ్చింది."

"అంతేమరి! సేతి సాయం లేదాయిరి" అంటూ నారమ్మ తోమిన బిందె తొలచటాన్కి రేవులోకి దిగింది.

చెరువు పక్కనే నుయ్యి! నూతి దగ్గర పెద్ద కులాలవాళ్ళ నీళ్ళు తోడుకుంటున్నారు. కాపుల్ని బ్రతిమలాడుకుంటూ కొందరు మాలవాళ్ళ ఆడవాళ్ళు కుండలతోటీ, బిందెలతోటీ నూతి చపటా చుట్టూ నించున్నారు నీళ్ళ కోసం. "అళ్ళు యెకసక్కలాడతా పేద్ద గొప్పగా పోస్తారు" అనుకుంటుంది వెంకమ్మ! ఆమెకు నూతి నీళ్ళకోసం దేబిరించటం 'అసయ్యం.'

చెరువు గట్టుమీద "దొమ్మరోళ్ళు" చేరి హస్కకొడుతున్నారు. సాయంకాలందాకా పేకాట! సాయంకాలం అయేసరికి చెరువు గట్టుమీద చేరటం.

"మా రోజుల్లో ఊరు మొత్తానికి రెండో మూడో పెంకుటిళ్ళుండేవి. ఇప్పుడు.... వూళ్ళో మూడోవంతు పెంకేసేశారు. అప్పుడు.. అంకిలోరిలోగిట్లో సుబ్బారాయుడూ, మా తాత. మరో యిద్దరో తప్పితే ముగ్గురో వయిమీద చొక్కకేసేవారు, పంచె కట్టేవారు. ఇప్పుడు నూటికి నూరు మందీ పంచెలూ కడుతున్నారు, చొక్కలూ తొడుగుతున్నారు. ఇత్తడి బిందెలు, రాగి బిందెలూ వూళ్ళో నాలుగయిదు కొంపల్లో ఉండే రెండుమూడు ఇళ్ళల్లో వాటిని అటకలమీద దాచుకునే వారు! పండగలకు తోముకునే వారు. యిద్దరో ముగ్గురో, మంచి నీళ్ళకు వాడుకొనేవారు, ఇప్పుడు. అలా చూడరా నూతి చుట్టూ యిత్తడి బిందెలో. అఖరికి, ఆ మాలాళ్ళకి కూడా.... తస్సాదియ్యా! మన ఇళ్ళలో ఏమున్నాయి? నా మొఖం! అలా మాలపల్లిలో కెళ్ళి చూడు... అందరిదగ్గరా ఎంతో కొంత ఇత్తడి.... వూరికే తిట్టుకోటమే కాని స్వాతంత్ర్యం వచ్చాక ఎంత అభివృద్ధి జరిగింది! ఎంత మార్పు.... పెళ్ళాం తరపు ఆస్తి కలిసి వచ్చి నాలుగు రాళ్ళు వెనకేసుకుని అందరి చేతా బాగనిపించుకుంటున్న అనంతనారాయణ ఉపన్యాసం: ఉన్న వూళ్ళోనే ఆయన మాసారు.

"ఉండరా! వాళ్ళ యిళ్ళలో చిన్నపిల్ల దగ్గిర్నుంచి ముసలి వగుదాకా అందరూ కష్టపడేవాళ్ళే. ఏపూట కాపూటే చెప్పుకోవాలి. పెద్దపెద్దాళ్ళ దగ్గరనుంచి మన పుత్రాళ్ళ దాకా అంతా వాళ్ళకి వత్తాసే! రూపాయి కూరేం చేస్తుంది? రూపాయి సన్నర అన్నారు. రూపాయిన్నర రెండున్నర అయింది. ఇప్పుడు మూడున్నర అవుతోంది ఆ వచ్చిందా ఏం చేసుకుంటారు? వాళ్ళకి ఎంత చెప్పుకున్నా గంజినీళ్ళే. మనకి ఏం లేకపోయినా కంచంలోకి నాలుగా ఉండేనాని గడవదు. అందుకేరా అబ్బాయ్! వాళ్ళు అలా అలా పయికి పోతున్నారు. మనమిలా తగలడుతున్నాం." మరొక పెద్ద బొజ్జ పెద్దమనిషి వ్యాఖ్యానం.

దొమ్మర్లు ఎందికిలా మాట్లాడుకుంటుంటారో ఆమెకి అర్థం కాదు. ప్రతిరోజూ అక్కడే ఏదో వాదించుకుంటూ ఉంటారు. ఆమె సీసాకాయలను తీసుకుని గుడిసెకు వెళ్ళింది. లోపలంతా చీకటిగా ఉంది. సీసాకాయల్ని గొంటెం వంగి దించేసరికి ఆమెకు కడుపంతా విగబట్టినట్లయింది.

అలాగే నెమ్మదిగా భుజంమీదకి, భుజం మీంచి చేతుల మీదకు. చేతులమీంచి మోకాలి దన్ను మీదకి దించి కిందకు పెట్టింది కుండను. కొంచెం సేపు సేద తీరాక, నెమ్మదిగా తడుముకుంటూ వెళ్ళి దీపంబుడ్డి తెచ్చి అందులో కిరసనూనె పోసి వత్తి కొద్దిగా పయికి లాగి దానిని వెలిగించి గూటిలో పెట్టింది.

కొద్దిగా నూకలుంటే దాకలో వేసి గంజి కాచింది. మిరపకాయలు, చింతపండూ, ఉల్లిపాయా కలిపి కారం తయారుచేసింది. భర్త యింటికి వచ్చేసరికి బయట కూర్చుంది. ఇందాకట్నుంచి ఆమె ఏవేవో పనులు చేస్తూనే ఉంది. అయినా మనసంతా

రొట్టె మీదనే ఉంది.


పొద్దుటే ఆమె యజమాని యింటికి వెళ్ళింది. పాచిపని; కళ్ళాపు జల్లటం; పేడపని అన్నీ అయేసరికి వీరాయమ్మ గారు పిలిచింది...." అసలే వట్టి మని షివి కాదు! యింకేం పాటడతావుగాని వచ్చి ఈ రొట్టెముక్క తినిపో: అన్నట్టు ఆ వసారా మీద కుంచెడు బియ్యం పోశాను కాస్త చెరిగేసి వెళ్ళిపో".

శనివారం రాత్రి పట్నం వెళ్ళిన మొగు డొస్తాడుగదా అని ఆవిడ రొట్టె ఎక్కువగా కాలింది. తీరా అతను రాకపోయేసరికి సగానికి సగం మిగిలిపోయింది. పొద్దుటి ఆ రొట్టె వాసన చూసి వెధవది: పాసిపో యిందో ఏమో! అని అనుమానపడింది మనవలికి పూర్తిగా పొక్కబెడితో బాగుం డదని సగంముక్క 'దాని యెదాన కొట్టా ల్సొస్తోంది" అనుకుంటూ "పోనీ పుణ్యమేగదా" అని మనసు సచ్చుజెప్పు కొని వెంకమ్మకు పడేసింది.

ఇల్లు చేరాక రొట్టె ముక్క తింది వెంకమ్మ. అది తిన్న దగ్గరనుంచీ ఆమెకు ఎలాగయినా చక్కగా కాల్చిన రొట్టె తినా లని ఒకటే మనసయిపోయింది.

"దానికేటుందే! అమ్మగోరితో సెపితే సిటికలో కాల్చి పెడతారు" అన్నాడు కుప్పాలు. అతని పూర్తిపేరు కృపానందం మతం పుచ్చుకోవటం వల్ల ఆ పేరు పెట్టారు. ప్రతి ఆదివారం వెళ్ళకపోయినా పనుల్లేని రోజుల్లో మాలపేట మొగదల్నే ఉన్న "మాల చర్చి"కి వెళతాడు. ఆ వూళ్లో మూడు చర్చిలు ఉన్నాయి. మాల చర్చి పాకలో ఉంటే, గొల్లల చర్చి పెంకు టింట్లో ఉంది. కాపులచర్చి పెద్ద కట్టడంలో ఉంది. ఒకరి చర్చిలోకి మరొకరు వెళ్ళరు.

కుప్పాలు యిప్పుడు పాలికాపుదనం మానేశాడు. కూలి పనుల రోజుల్లో గంజి నీళ్ళకి లోటు లేకుండా జరుగుతు: - కూలి లేని రోజుల్లో గంజినీళ్ళకి కూడా కటకట



పడిపోతున్నాడు. దూరం అనుకోకుండా పోయొస్తూంటే అంతంత మాత్రంగా పనులు దొరుకుతున్నాయి. ఏదయినా రెండు మూడొందలు పోగుచేసి చిన్నమడి చెక్క "పాలు"కి తీసుకోవాలన్న ఊహ

చేసుకుని విడిపోయారు ఏదో మాటమీద మాటొచ్చి. మూర్తిపంతులు విడిపోయే రోజున చాలా బాధపడుతూ చెప్పాడు. ఇంత జీతగాణ్ణి భరించలేనురా కుప్పాలూ మరో కవతం చూసుకో".

ఆ ఏకరంనరా కూడా ఈ మధ్య కూతురు పెళ్ళి కాస్త ఘనంగాచేయటం కోసం అమ్మేశాడు మూర్తిపంతులు. ఓమారు కుప్పాలు దోవలో కలిశాడాయనను. మనసులో బాధనంతా ఆప్త స్నేహి

# రొట్టెముక్క

## వి. వినమూర్తి



యితే ఉందిగాని రెండు మూడు వందలంటే మాటలా! పాలికాపుగా ఉంటూ— కాపు మంచాడయితే పుంతలు ఊడ్చుకో వచ్చుగాని-ఎందుకో అతనికి ఇషంలేక పోయింది.

చిన్నతనం నుంచి నారాయణమూర్తి కవతంలోనే ఉండేవాడు. బామ్మర్లన్న మాటేగాని కాపుకన్న ఎక్కువగా కషపడే వాడు మూర్తిపంతులు. ఆయన దగ్గిరే దుక్కిదున్నటం నేర్చుకున్నాడు కుప్పాలు. ఆయన దుక్కిని చూసి కాపులు ముక్కుమీద వేలు వేసుకునేవారు. అయితే ఏం లాభం? పట్నం ఆసామీభూమి 'కవులు'కి తీసుకుని వ్యవసాయంచేసేవాడు మూర్తి పంతులు. అది కాస్తా కౌలుదారీ చట్టం

వస్తుందనే సరికి ఆ ఆసామీ అమ్మేసుకోవటం మూర్తిపంతులూ, ఆయనతమ్ముడూ రెక్కలే ఆధారంగా నిలబడటం జరిగిపోయింది.

ఆ రోజు కుప్పాలుకి బాగా గుర్తు. తమ్ముడు "ఉప్పు బస్తా పట్టుకొచ్చి భూమంతా జల్లేస్తానని కళ్ళమ్మట "రగతం సుక్కలు" రాలుతూండగా గొడవచేశాడు. అన్న కన్నా ఎక్కువగా గొడ్లు కడగటం దగ్గర నుంచి అన్ని పనులూ చేస్తూ అహర్నిశలూ భూమినే నమ్ముకుని పొలంలోనే ఉండిపోయేవాడు. ఆక్షణంలో మొదటిసారిగా కుప్పాలుకి అనిపించింది. "బగమంతుడు నేడేమో! యింత గోరకలి జరగతా వుంటే సూత్తా వూరుకుంటాడా" అని.

కాని "బగమంతుడు సూత్తానే" ఊరుకున్నాడు. అన్నదమ్ములిద్దరికీ చెరుకో ఎకరాన్నరా మిగిలింది. అది కూడా పం

"ఆరి కవతంలోనే తన పెళ్ళయింది. ఆ పెళ్ళికి నూటపదాట్లు కట్నమిచ్చారు పంతులుగోరు. ఆరి నిడిసిపెట్టి యెల్లటవా" బాధపడ్డాడు కుప్పాలు. చిన్న జీతగాణ్ణి కుదిర్చిపెట్టి కుప్పాలు పని మానేశాడు. ఆ తరువాత మళ్ళా కొత్తమావాస్యదాకా ఎవరిదో కవతంలో కుదిరాడు గాని. 'యిది బాపనెవసాయంగాదురా' అని ఎద్దేవా చేయటంతో.... జీతగాడుగా కుదరటం మానేశాడు.

పంతులుగోరికి కర్నికపం దే అనయ్యం! సిపరికి పరాయూరెల్తొస్తున్నారా పని మీదే...." అనుకుంటుంటాడు ఎప్పుడయినా బోగందాని చెరువుగట్టు మీంచి ఏకూరగాయలోపుస్తకాలసంచీయో మోసుకుంటూ పోతున్న గంభీరమైన ఎత్తైన శిధిల దేవాలయం లాంటి ఆ విగ్రహన్ని చూస్తూ.

డునితో చెప్పుకున్నట్టు చెప్పాడు.

"కర్నీకం కూడా పై దీకులు చేయలేరని మా తాత అనేవాడు. నియ్యోగపాడివేనా అని అడుగుతున్నారు కొందరు. అందరికీ సర్వే చేస్తే వంద రూపాయలిస్తే.... ఒకరి నెప్పుడయినా చెయ్యి జాచి అడిగిన పాపానపోయానా! ఈ నాటికి ఇలాగయింది.... పాతిక రూపాయలు చేతిలో పెడతారు. అంతదూరం నడిచి యెండలో తిరిగి సర్వేచేసి... ఒక్కోమారు తిండి కూడా దొరకదు. ఒక్కో వూళ్ళో పురోహితుడు కూడా ఉండడు.... నా భోజనం సంగతి నీకు తెలుసుగా...."

ఆయన పరిస్థితంతా కుప్పాలుకు తెలుసు. మూర్తిపంతులు భార్య కుప్పాలు చెప్పిన అమ్మగారు. ఆవిడ ఉన్నరోజుల్లో చేతికి ఎముకలేకుండా పెట్టింది. ఇప్పుడలా సాగకపోయినా బాధలేదుగాని తినే నోళ్ళు జతపడి తింటానికి లేకుండా

మాడుతుంటే ఆవిడ కడుపు చెరువయి పోతుంటుంది. మిగిలిన ఆ పూటకి ఏమయినా తెస్తేనే... పూట గడుస్తుంది. లేకపోతే కడుపుకి కాళ్ళే మిగులు! కళ్ళకి నీళ్ళే మిగులు;

ఎప్పుడయినా రాత్రి భోజనాలయాక.. కుప్పాలో, పాపాయమ్మో, యారాసామో లేక తలుపు తడుతుంటారు. రాచ్చిప్పలో మిగిలిన పులుసు చుక్కో, పప్పడి పిసరో వాళ్ళు తెచ్చుకున్న గిన్నెలో పోస్తూంటుంది. కుప్పాలు గానుగాటల రోజుల్లో పప్పు తేవటమో ఏ తద్దినమయినా వస్తే అరిటాకులూ, బీరుసు కూరా, పనసకాయలూ ఎవరినయినా అడిగి తెచ్చి యివ్వటమో చేస్తుంటాడు. పెరట్లో గడ్డిగోకి పెట్టటమో పారతో నీటి కాలువలో మట్టి బురద పెళ్ళగించడమో సాయం చేస్తుంటాడు. అప్పుడప్పుడు బత్తాయి పుల్లలు పళ్ళు తోముకోటానికి కోసి తెస్తుంటాడు. మొదట్లో సావిత్రమ్మ ఊరగాయ బద్దలు కూడా వడేసేది. "మొగిలి రేకులు తెచ్చే పిల్లలికీ యిచ్చి వీళ్ళకీ యిస్తే అడుక్కు తిన్నట్టే" అని పెద్దకూతురు లేకిబుద్ధులు ప్రదర్శించటంతో చాటుగా పని ఎక్కువ చెప్పినప్పుడు కుప్పాలుకు మాత్రం వడేసేది.

గిన్నె పట్టుకుని ఆ రోజు కుప్పాలు సావిత్రమ్మ పెరటి తలుపు తట్టాడు. ఆవిడ మంచం నట్టి వాకిట్లో వేసుకుని "ఆయన యింకా రాలేదేమిటి చెప్మా" అని ఆలోచిస్తూ నడుం వాల్చింది. చప్పుడు వినగానే లేచి వెళ్ళి తలుపు తీసింది.

"కూర్చోరా! యింకా అయ్యగారు రాలేదు" అంటూ మళ్ళీ మంచంమీద నడుం వాల్చింది. కుప్పాలు పాక దగ్గిర గోడవారకి జారబడి మునగాళ్ళమీద కూర్చున్నాడు. ఆ కబురూ ఈ కబురూ అయాక కుప్పాలు తన మనసులో సంగతి బయటపెట్టాడు.

"రొట్టె ముక్కలేం మా దుర్భాగ్యంరా! రేపు మీ అయ్యగారు రాగానే చెప్తాను. నాలుగయిదు రోజుల్లో దాని నోట్లో కావలిసినంత రొట్టె" అంది సావిత్రమ్మ చీపురు పుల్లతో పళ్ళలో దూరిన దేదో కెలుక్కుంటూ.

"అయ్యగోరికా కట్ట చెయ్యకండి! రేపు తెల్లుండలో కాసిన్ని మినుములు నానే తెచ్చుకుంటాను .." అంటూన్న కుప్పాలుకి ఆమె అడ్డుపడింది.

"మీ అయ్యగారికి రెక్కలు భగవంతుడింకా వుంచాడురా! సద్దుబాటుపడం కాస్త కష్టంగా ఉందని యిలా మాట్లాడతావట్రా" ఆమె బాధపడింది.

కుప్పాలు నెమ్మదిగా ఆవిడకు నచ్చజెప్పి మీ బిడ్డలాటోణ్ణి నా కాడ మొగమాటమేటమ్మా!" అంటూ ఒప్పించాడు. కాస్సేపు మాట్లాడుకున్నాక కూతుర్ని పిలిచి, పులుసు తెచ్చి సగం పోయమంది. వచ్చే ఉడుకుమయిపోయింది.... అయినా అదే సరిపోతుంది" అంటూ.

యిది జరిగిన మూడునాలుగురోజుల తర్వాత కుప్పాలు ఎవరినో అడిగి ఓ రెండు మినుములు సంపాదించాడు. అవి వయిసుకలో పోసి తెచ్చి సావిత్రమ్మగారి చేటలో పోశాడు. నాగా కాల్యాలయ్య గోరూ మీ సేతి సలవవల్ల దానికి రొట్టెముక్క లాంటి బిడ్డట్టాల అన్నాడు. అతని కళ్ళు ఆ క్షణంలో తాజమహల్ కట్టిన షాజహాన్ కళ్ళలా ఉన్నాయి. పారిజాత ప్రసూనం సాధించిన కృష్ణుడి కళ్ళలా ఉన్నాయి. మయిగుడ్డ దులిపి వీధిలోకి వచ్చాడు. అనంత నారాయణ పెళ్ళాం వాణ్ణి పలకరించి అంతా ఆరా తీసింది... "దిక్కుమాలిన రొట్టె ముక్కకు నీ దగ్గర మినుములు తీసుకుందా సావిత్రమ్మ..." బుగ్గలు నొక్కుకుంది.

"ఇంట్లో రొట్టె కాల్చి ఎన్నాళ్ళయిందో," అనుకుంది సావిత్రమ్మ. 'అన్నానికే సరిగ్గా గడవకపోతుంటే రొట్టె ఎక్కడుంచి వస్తుంది?" పాపిష్టిదాన్ని: వాళ్ళకి నోళ్ళు వచ్చేసరికే... ఇలా చేశాను: నా బిడుకుగాలా" అని తిట్టుకుంది. 'తేనె పాకం వేసి నంచుకు తింటే ఎంత బాగుంటుంది' ఆయనకి మహా యిష్టం. ఏం చేస్తాడు! పది రూపాయలు తెచ్చినా కుంచెడు బియ్యం రావటంలేదు.. 'రేపెలాగయినా ఎవర్నయినా బతిమాలి సాయం పట్టమనాలి పప్పు విసరటానికి.' 'రేపో, యెల్లుండో ఓ ఏబులం మూనే ఎక్కువ తెప్పించాలి' ఊహలు చేస్తుండగా భర్త వచ్చాడు.

భోజనాలు పూర్తయాక తంతి కొబ్బర్నూనె వ్రాసి కాళ్ళు పడుతూ కూర్చుంది. "రోజుకి పది మైళ్ళయినా నడుస్తారుగదా! అయినా కడుపు పూర్తిగా నిండదు. పెద్దాడు వాదిస్తుంటాడు...అదేదో దేశంలో అందరూ కష్టపడి కడుపు నిండుగా తింటారుట! అది మనకెప్పుడొస్తుందో భగవంతుడా! యింత కష్టపడుతూ.. కాళ్ళకి జోడులేదు. పాదాలు పగిలి రాళ్ళయిపోయాయి. మనిషి కడుపుకి యింత కష్టమా! నువ్వే దారి చూపాలి: పడినగోడలు లేపకుండా ఉంటాయా! త్రినాథవ్రతాలు.. అప్పులు యింకా రెండూ ఉండిపోయాయి. గంజాయి తెప్పించాలి...."

మర్నాడు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో సోమసుందరంగారి అమ్మాయి పెద్దమనిషయింది. సోమసుందరంగారికి ఎత్తైన మేడ వుంది. దానిమీద సున్నం వెలవడం మానేసింది. యింట్లో గదులున్నాయి: గదుల్లో నిలువెత్తు బీరువాలు ఉన్నాయి. వాటి అద్దాలలో ఉన్న దానికన్న అందంగా ఆ యింట్లో మనుషులు కనిపిస్తుంటారు. ఎత్తైన పందిరి పట్టెమంచాలున్నాయి. మంచాలమీద చిలక బొమ్మలున్నాయి. అలమరాల్లో ఎప్పుడూ నిండవుండే సీసాలున్నాయి. గదిలో ధాన్యం ఉన్నాయి. భూమిలో బోరింగులు ఉన్నాయి. దరిదేరం పుస్తకాలలో అమాం దావరు మాట అరవయి రెండెకరాల మున్నయిరెండు సెంట్లున్నాయి. సోమసుందరంగారి భార్యలావు! ఆవిడ మెడలావు! ఆ మెడమీద చంద్రహారాల గొలుసు లాంటి నగలు గంగిరెద్దుకు తగిలించిన దొంతల్లా చూసేవాళ్ళకి బరువుగానూ; ఆ శరీరానికి తేలికగానూ వేలాడుతుంటాయి. వాళ్ళ అన్నాయి మోటరు సైకిలు మీరోళ్ళ వంటోడిమీద కెక్కినా...కావుల కోడిమీద కెక్కినా ఒకటే విలువ.

సోమసుందరం, మూర్తిపంతులూ తాతా సహోదరులు. సోమసుందరం కరిణీకం గుమాస్తాని పెట్టి చేయిస్తాడు. జమాబందీకి ఆయన వెళితే తాసిల్దారు కళ్ళు మూసుకుని పుస్తకంమీద సంతకం పెడతాడు. రూపాయి యివ్వాల్సిన పనికి పెద్దోడికి రూపాయెలా యిస్తామని అయిదు రూపాయలిస్తారు జనం. ఏనాడో ఉన్న ప్రాంసరీ నోటు వ్యవహారంలో సోమసుందరం మూర్తిపంతులుమీద దావా నడుపుతున్నాడు.

అందరితోబాటు సావిత్రమ్మనూ బొట్టు పెట్టి పిలిచారు. సావిత్రమ్మ వెళ్ళింది. అందరితో కలిసి చిమ్మిలి దంచింది. వసంతం నీళ్ళు తయారుచేయటంలో సాయపడింది. కొత్త పట్టుపోసి చాపవేసి కూర్చోబెట్టిన సమర్త పెళ్ళి కూతురికి హారతి యిస్తూ పాతకాలం పాటలు పాడింది. యిన్ని చేసినా ఆవిడ మొగం చిన్నబుచ్చుకునే ఉంది. అప్పటి కప్పుడే మైసూర్‌పాక్ చేసి తీసుకొచ్చింది నారాయణ పెళ్ళాం. సీతారామచంద్రమూర్తి భార్య జంతికలు పట్టుకొచ్చింది. "వాళ్ళిద్దరికన్నా దగ్గరచుట్టం తను! యింకా ఏమీ యివ్వలేకపోయింది" అదీ ఆవిడ బాధ!

సమర్త కబుర్లు చెప్పటానికి పెద్ద కొడుకుని పంపింది సావిత్రమ్మ సోమసుందరం భార్య సూచనపై.

ఆ రోజు రాత్రి మూర్తిపంతులు కొంచెం పెందరాళే వచ్చాడు, సావిత్రమ్మ అతను విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో కదిపింది మధ్యాహ్నం జరిగినదాన్నిగూర్చి, "ఏదయినా చేసి పంపలేకపోయామా" అన్నాడతను.

"పంపాలనే ఉంది. కాని ఏం చేసేటట్టా ని చెయ్యాడలేదు. మీరొచ్చాక చూద్దామని అలాగే తిరిగేశాను గుంభనగా ! ఆ నారాయణ పెళ్ళాం మరీ గొప్పలి పోతుంది..."

"ఇవ్వేళ ఎక్కడా పైసా పుట్టలేదు." కొంచెంసేపు ఊరుకుని అన్నాడు.

"పోనీ ఓ పని చెయ్యి. నిన్న రొట్టె కాలుస్తానన్నావుగదా ! ఆ మినువుల్తో మినప సున్ని నొక్కి యిచ్చేయ్"

"కుప్పాలు మనసుపడి తెచ్చుకున్నాడని చూస్తున్నాను.... యిందాకే తట్టింది గానీ.

"ఫరవాలేదు లేవే ! మన కష్టసుఖాలూ. గౌరవం వాడికి మాత్రం ముఖ్యం కావా ! వాడేమీ అనడులే !" అటువైపు తిరిగి పడుకుంటూ అన్నాడు.

"మరయితే బెల్లం.... నెయ్యి..." అంది.


చివరకు అడ్డెడు తవ్వెడు గిన్నె సోమసుందరంగారి యింట్లోకి పంపి అణావడ్డీ మీద పాతిక రూపాయలు తెప్పించారు. పది రూపాయలు పట్టుకొని ఏ కొట్టులోనయినా మిగిలింది అరువుపెట్టి ఉన్నంతలో కాస్త డాబుగా అమిరే బట్టలు కొనడానికి మూర్తిపంతులు తెల్లారగట్లే లేచి వెళ్ళాడు. మిగిలిన డబ్బుతో నెయ్యి బెల్లం తెప్పించి భోజనాలు అవకముందే మినప సున్ని తయారుచేసింది సావిత్రమ్మ.

ఒంటి గంటకు ఎండలో వగరుస్తూ బట్టలు పట్టుకొచ్చాడు మూర్తి పంతులు. భోజనం చేయకుండానే మినప సున్ని, బట్టలు పట్టుకుని వెళ్ళి యిచ్చి వస్తూ సావిత్రమ్మ నారాయణ పెళ్ళాన్ని పలకరించింది.... 'ఓ యాభయి ఉండలిచ్చాను వదినా' మాటలో మాటగా చెప్పింది.

ఆ రోజు సాయంకాలం నారాయణ పెళ్ళాం పనిగట్టుకుని కుప్పాలుని పిలిచి అడిగింది. "రొట్టెముక్క తిన్నావట్రా" అంటూ! అతనికి అర్థంకాలేదేమోనని "ఏమోమరి! మినప సున్ని చేసి కరణంగారికిచ్చిందిట" అని కూడా అనేసింది.

అయితే కుప్పాలుకి రొట్టెముక్క కాల్చి పెట్టాలని సావిత్రమ్మ అనుకుంటూనే ఉంది. ఆవిడ నమ్మిన దేవుడు తిన్నగా చూశ్ళేదు. లోకంలో బీదవాళ్లు డబ్బున్నవాళ్ళు తప్ప మరెవళ్ళూ లేరని నమ్మిన సోమసుందరం దావా గెలిచాడు. యిల్లు జప్తు చేయించటంతో ఆవిడ ఊరువిడిచిపెట్టి వెళ్ళిపోవాల్సి వచ్చింది "మాలవాడి కడుపున పుట్టాలేమో భగవంతుడా" అనుకుంటూ!

★




## అపూర్వమైన పాప్యులారిటీ పోటీ

సహాయమునకు 58 (ట్రాన్సిస్టరు ప్రచారమునకు అమ్మకమునకు మాత్రమే మొత్తముగల నమూనా పోటీ జరుపబడుతున్నది.) మొదటిబహుమతి (ఒకటి) ఒక వేయి నగదు ద్వితీయ బహుమతి (ఒకటి) అయిదు వందలు నగదు: మూడవ బహుమతి (200) లేక ఆసియా యాషికా/టోయో హై-ఫై 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ ఎసి/బ్యాటరీ ట్రాన్సిస్టరు ధర రు. 225/-.

| | | | |
|---|---|---|---|
| 13 | 18 | 11 | 16 |
| 23 | 7 | 20 | 9 |
| 15 | 14 | 17 | 12 |
| 8 | 19 | 10 | 21 |

పూర్తిగా జాగ్రత్తగా చదివి రిఫరెన్సు కొరకు ఈకాపీ ఉంచుకోండి.

నిబంధనలు: 1. 8 (ఎనిమిది) నుంచి 23 (ఇరువదిమూడు) వరకుగల అంకెలువాడి ఏవైపుకూడినా మొత్తం 62 (అరువదిరెండు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి వాడి ఖాళీ కాగితంపై వేసి పంపాలి. 2. మా సీల్డు సొల్యూషన్‌తో సమానముగావున్న సొల్యూషన్‌కు మొదటి బహుమతి. రెండవ బహుమతి పై మూడు అడ్డ గడులు కరక్టు అయినచో 3. మూడవ బహుమతికి మా సొల్యూషన్‌తో ఎక్కడైనా ఏ అంకె అయినా సరిపోవాలి. 4. ఒక ఎంట్రీదారు ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 5. మూడవ బహుమతి గెలుపొందినవారు వస్తువుకుగాను, పోస్టేజీ, ప్యాకింగ్ మరియు సెట్ యొక్క సగం ధర చెల్లించాలి. 6. ఈపోటీకి ఎంట్రీ ఫీజు లేదు. మా సీల్డు సొల్యూషన్‌తో సమానమైన ఎంట్రీలకు మాత్రమే మొదటిమరియు రెండవ బహుమతులు ప్రకటించ బడును. అట్లు లేనిచో మొదటి రెండవ బహుమతులు ఇవ్వబడవు. 7. మూడవ బహుమతి విజేతలకు నగదు బహుమతిలేదు. 8. ఇదిసాధారణ పోటీమాత్రమే తప్పనిసరికాదు. 9. స్టేషనరీ మరియు ఫలితము కొరకు 45 పైసల స్టాంపులు పంపాలి. 10. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. 11. అన్ని వివాదనలు అలీఘర్ సివిల్ కోర్టులో పరిష్కరించబడును.

ఆఖరి క్లోజింగ్ తేదీ : 24-4-76 ఫలితం తేదీ : 26-4-76

ATLAS ENTERPRISES (AJ ♥-62) P. B. 95, Aligarh.